
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.0

ANDHRAJYOTHY



నల్లగొండ

3

శుక్రవారం 17 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.30 (309.9534)	53,805	53,805
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.40 (4.30)	3613.17	2995.44
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.423 (43.3532)	51,540	37,671

చికెన్ ధరలు | లైవ్ : రూ.120 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.220



జిల్లాలో యాసంగి ప్లాన్‌ను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంచేశారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, ఎరువులు, విత్తనాల లభ్యత వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలను రూపొందించారు. జిల్లాలో ప్రస్తుతం వర్షపాతం, ప్రాజెక్టుల్లో నీటి వనరులు, భూగర్భజలాలు, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాల ఆధారంగా ఈ ప్రణాళిక ఉంది. యాసంగి ప్రణాళికలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

6,57,229 ఎకరాలే లక్ష్యం

- యాసంగి యాక్షన్ ప్లాన్ సిద్ధం
- నాన్ ఆయకట్టులో అక్టోబరు మొదటి వారంలో సాగు షురూ!
- ఆయకట్టులో నవంబరు నెలాఖరు నుంచి నాట్లు మొదలు
- అందుబాటులో వరి విత్తనాలు

యాసంగి-2024లో పంటల సాగు కంటే 2025లో కాస్త అధికంగా సాగు కానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాల ఇండెంట్ రాష్ట్ర వ్యవసాయశాఖకు పంపించారు. ప్రస్తుతం ఉన్న విత్తనాలు, ఎరువుల నిల్వలను గుర్తించడంతోపాటు సీజన్‌కు ఎంత కావాలనే దానిపై నివేదికలను సిద్ధంచేశారు. ఖరీఫ్‌లో యూరియా అవసరం అధికంగా ఉన్న విషయాన్ని గ్రహించిన అధికారులు యాసంగిలో ఆ ఇబ్బందులు తలెత్తకుండా యూరియాను తెప్పించడంకోసం నిర్ణయం తీసుకున్నారు. నాన్ ఆయకట్టులో అక్టోబరు మొదటి వారంలో ముందస్తుగా యాసంగి పనులు మొదలు కానుండగా ఆయకట్టులో మాత్రం నవంబరు నెలాఖరులో నాట్లు మొదలు కానున్నాయి. ఈ సీజన్‌లో అత్యధికంగా వరి సేద్యం కానుండగా, రెండో స్థానంలో మెట్ట పంటలు ఉండనున్నాయి.

జిల్లాలో 6.57లక్షల ఎకరాలకు పైగా సాగు అంచనా

జిల్లాలో ఈ యాసంగిలో 6,57,229 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా రూపొందించింది. గతేడాది యాసంగిలో 6,49,712 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఆ సీజన్‌లో 5,53,559 ఎకరాల్లో వరి సేద్యమైంది. ఈ సారి యాసంగిలో 5,64,678 ఎకరాల్లో వరి సేద్యం కానుందని అధికారులు గుర్తించారు. ఇక వేరుశనగ 22,180 ఎకరాల్లో, పెసర్లు 1,100 ఎకరాల్లో సాగు కానుంది. ఇక హార్టికల్చర్ సంబంధించి కూరగాయలు ఇతర పంటల సాగు 65,794 ఎకరాల్లో సాగు కానుండగా ఇతర పప్పు దినుసు పంటలు సాగు చేయనున్నారు. నాన్ ఆయకట్టులో ఇప్పటికే వరి కోతలు మొదలయ్యాయి. మునుగోడు మండలంలో ఇప్పటికే నారుమడుల కోసం దుక్కులు కూడా సిద్ధం చేసుకున్నారు. నాన్ ఆయకట్టు ప్రాంతం లో బోరు బావుల కింద ముందుగానే నాట్లు వేసిన నేపథ్యంలో ముందస్తు యాసంగి మొదలుకానుంది. ఆయకట్టులో నాగార్జునసాగర్ ఎడమకాల్వ వద్ద నీటి విడుదల అనంతరం నాట్లు వేసినందున కోతలు ఆలస్యంగా మొదలుకానున్న నేపథ్యంలో నవంబరు నెలాఖరు నుంచి నాట్లు వేయడానికి రైతులు సిద్ధం చేసుకోనున్నారు. పెద్దవూర, హాలియా, నిడమనూరు, తిరుమలగిరి(సాగర్) ప్రాంతాల్లో 20వేల ఎకరాల్లో మిరప సాగవుతుందని వ్యవసాయశాఖ భావిస్తోంది. జిల్లాలో 10వేల ఎకరా ల్లో వేరుశనగకోసం సబ్సిడీ విత్తనాలు ఇవ్వనున్నారు. ఇందులో 5వేల ఎకరాల్లో వేరుశనగ సాగుకోసం ప్రభు త్వం ఉచితంగానే వేరుశనగ విత్తనాలను నూటికి నూ రుశాతం ఫార్మర్స్ ఆర్గనైజేషన్ పరిధిలో రైతులకు సరఫరా చేస్తారు. ఇది పూర్తిగా ఉచితంగా ఇవ్వనున్నారు. ఒక్కో రైతుకు ఒక ఎకరం వరకు ఉచితంగా విత్తనాలు ఇస్తారు. ఇందులో ప్రతీ రైతుకు ఒక క్వింటా విత్తనాలను నూటికి నూరుశాతం సబ్సిడీపై ఇస్తారు.

సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉండేలా

వానాకాలం సీజన్‌లో యూరియా కోసం రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. అయితే జిల్లాలో కూడా యూరియాకోసం రైతులు ఎదురుచూపు చూసినప్పటికీ జిల్లా రైతాంగం కోసం ప్రభుత్వం 70వేల మెట్రిక్ టన్నులకు పైగా యూరియాను రికార్డు స్థాయిలో రైతులకు సరఫరా...

- మిగతా 6వ పేజీలో...

యాసంగి ప్రణాళికలు సిద్ధం



యాసంగి సీజన్‌లో జిల్లా రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచనున్నాం. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్రణాళిక రూపొందించాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. యాసంగి సీజన్‌లో విత్తనాలు, ఎరువులను వ్యవసాయ క్యాలెండర్ ప్రకారం ఇండెంట్ పంపాం. సమృద్ధిగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటాయి. ముందుగా నాన్ ఆయకట్టులో యాసంగి ప్రారంభం కానుండగా ఆయకట్టులో నవంబరు నెలాఖరు నుంచి నాట్లు ప్రారంభం కానున్నాయి. ఇందుకు వ్యవసాయ శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉంది.

- పి.శ్రవణ్ కుమార్, జేడీఏ నల్లగొండ

'ఇందిరమ్మ' అమలులో జిల్లా నెం.2

జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్



ల్యాప్ టాప్, ప్రశంసాపత్రం బహూకరిస్తున్న ఆ శాఖ ఎండీ గౌతమ్

నల్లగొండ (కలెక్టరేట్), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇళ్ల పురోగతిలో నల్లగొండ జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.గౌతమ్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజక్టు డైరెక్టర్ రాజ్‌కుమార్‌ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాకు మొత్తం 19,625 గృహాలు కేటాయించగా, జిల్లా యంత్రాంగం 17,247 గృహాలను మంజూరు చేసింది. ఇప్పటి వరకు 13,581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో గృహాలు వివిధ దశలలో ఉన్నాయి. వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్క సెప్టెంబరు నెలలోనే జిల్లాలో 5,919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి. అంతేగాక, సెప్టెంబరు నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు రూ.80కోట్లు చెల్లించారు. ఇందిరమ్మ ఇళ్లపై రాష్ట్రవ్యాప్త సమీక్ష సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్లగొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే, ఇందిరమ్మ ఇళ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి, ఎల్ 1, ఎల్ 2, ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతోపాటు, చెల్లింపుల్లో కూడా నల్లగొండ జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. కాగా మొదటిస్థానంలో నారాయణపేట జిల్లా ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నల్లగొండ జిల్లా రెండోస్థానంలో నిలిచినందుకు కలెక్టర్ ఇలాత్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు.. జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ పీడీకి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పులిపలుపుల, కల్వలపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యం తేమశాతం 17శాతం ఉండే విధంగా తాలు, మట్టి, పెళ్లలు లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు.

ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్-ఏకు రూ.2389, సాధారణ రకం రూ.2369 అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతులు నిబంధనలు పాటించి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, ఎంపీడీవో యుగేందర్‌రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ రేణుక, సంఘం డైరెక్టర్లు సింగం వెంకన్న, నన్నూరి శేఖర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఏఈవో నరసింహ, సంఘం కార్యదర్శి సుఖేందర్, అశోక్‌రెడ్డి, పురుషోత్తం, స్వామినాథ్, లింగస్వామి, చంద్రశేఖర్, బీనపెల్లి సైదులు, తాటికొండ సైదులు, పుట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర నేత గోలి మధుసూదన్‌రెడ్డి



మార్కెట్‌యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీనేతలు మధుసూదన్‌రెడ్డి

తిప్పర్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్రనేత గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు వంగూరి రవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర రూ.2,389 ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు రూ.1600కే దళారులకు విక్రయించుకోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ధాన్యం కేంద్రాల్లో ధాన్యం నిండిపోయినా కాంటాలు వేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందజేయలేదన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, గుండా వినయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి దర్నాబోయిన గంగాధర్, శివశంకర్, జోగేందర్, శ్రీను, సంపత్, జానయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు.. 9281423653

- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు : కలెక్టర్

నల్లగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ధాన్యం సేకరణ వివరాలు, సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను గురువారం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్:9281423653కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. కంట్రోల్ రూంకు ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నారాయణ అమిత్, జె.శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపీకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్‌లో

వ్యవసాయ కళాశాలకు కేబినెట్ ఆమోదం

ఈ విద్యాసంవత్సరం నుంచే కళాశాల ప్రారంభం



కళాశాల ప్రతిపాదిత స్థలం

హుజూర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పరిధిలోని మగ్దుంనగర్‌లో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు గురువారం రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మూడు కళాశాలలు ఏర్పాటు చేస్తుండగా, అందులో హుజూర్‌నగర్ కళాశాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలపడంతో ఈ విద్యాసంవత్స రం నుంచే అమలు చేయనున్నారు. ఏటా హుజూర్‌నగర్ కళాశాలలో 120మంది విద్యార్థులు విద్య అభ్యసించనున్నారు. మగ్దుంనగర్‌లో వ్య వసాయ కళశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 300 ఎకరా ల స్థల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. కాగా ఈ విద్యాసంవత్సరం నుంచే క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందుగా ప్రైవేటు భవనాలు అద్దెకు తీసుకొని తరగతులు ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. పట్టణ పరిధిలోని సర్వే నెం.1041 లో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. భూసేకరణ గురించి ఇప్పటికే స్థానిక రైతులతో ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలు దఫాలుగా చర్చలు జరిపారు. సర్వే నెం.1041లో 340 ఎకరాలకు సంబంధించి ముందుగా 100 ఎకరాల్లో కళాశాల నిర్మించనున్నారు. కాగా హుజూర్‌నగర్ కళాశాలకు సంబంధించి రూ.124కోట్లు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. బోధన, బోధనేతర సిబ్బంది మంజూరుచేస్తూ మంత్రివర్గం తీర్మానం చేసింది. గురువారం రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించిన నేపథ్యంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులకు బోధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు.

వ్యవసాయ కళాశాలకు ఆమోదం



వ్యవసాయ కళాశాలకు ఆమోదం లభించింది. ఈ విద్యాసంవత్సరం నుంచే బోధన ఆరంభం కానుంది. హుజూర్‌నగర్ ప్రాంతానికి వ్యవసాయ కళాశాల మంజూరు కావడం ఆనందంగా ఉంది. ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా. కళాశాల నిర్మాణం ఎంతో చారిత్రాత్మకం కా నుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. హుజూర్‌నగర్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి

బీసీల బంద్‌కు సంపూర్ణ మద్దతు

డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పక్కన గుమ్ముల మోహన్ రెడ్డి

నల్లగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 18న జరిగే బీసీల బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం కూడా చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. బంద్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు కత్తుల కోటి, కార్తీక్, నాగరాజు, ఆనందరెడ్డి, కేవీఆర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి



చిట్యాల మండలం వెలిమినేడులో సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

చిట్యాలరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు. పోషణమాసంలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడులోని అంగన్‌వాడీకేంద్రం ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ గర్భిణులు, వారికి పుట్టే చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యం లో పౌష్టికాహారం అందిస్తుందన్నారు. గర్భిణులతో పాటు బాలింతలు, చిన్నారులు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలతో పాటు కిశోరబాలికలు రక్తహీనతను అధిగమించేందుకు ఆహార అలవాట్లను మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి, ఏసీడీపీ వో వెంకటమ్మ పాల్గొన్నారు.

హక్కులు కాలరాస్తున్న పాలకపక్షాలు

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు



చిట్యాల మండలం పేరేపల్లిలో కల్లుగీత సంఘం జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు

చిట్యాలరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేసి పోరాడి సాధించుకున్న హక్కులను పాలకపక్షాలు కాలరాస్తున్నాయని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఏపూర్, పేరేపల్లి గ్రామాల్లోని కల్లుగీత సొసైటీల అధ్యక్షులతో కలిసి గురువారం కల్లుగీత కార్మికుల జిల్లా మహాసభల కరపత్రాలను అచ్చాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చాలు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు కులవృత్తిపై రక్షణ లేకుండా పోతోందని అన్నారు. ప్రభుత్వం రక్షణ కిట్లను అందించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 25న నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభలకు గీతకార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొంగు వెంకటేశం, బూరుగు సత్తయ్య, అంతటి తిరుమలయ్య, అంతటి యాదయ్య, పొట్లపల్లి శ్రీధర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

- రాష్ట్ర ఆడిటింగ్ అధికారి వెంకటేష్



తనిఖీలు నిర్వహిస్తున్న ఆడిట్ అధికారి

నిడమనూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, 108 సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఆడిటింగ్ అధికారి వెంకటేష్ అన్నారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని వెంటిలేటర్, మానిటర్, ఆక్సిజన్ సిలిండర్లు, గ్లూకోమీటర్, బీపీ ఆపరేటర్లతో పాటు అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ప్రథమ చికిత్స అందించేందుకు ఉపయోగించే పరికరాలను, వాటి పనితీరును కూడా పరిశీలించారు. వాహనంలోని రికార్డులు సైతం పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు, వెంపటి ప్రతాప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని 108 వాహనాన్ని ఆకస్మికంగా రాష్ట్ర ఆడిట్ అధికారి పకీర్‌దాస్ తనిఖీ చేశారు. జిల్లా ప్రోగాం మేనేజర్ సలీం, ఈఎంఈ మధు, ఈఎంటీ సైదులు, పైలెట్ జానకిరాములు ఉన్నారు.

వేములపల్లి : 108 సేవలను అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జీవీకే ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్ రాష్ట్ర ఆడిట్ అధికారి పకీర్ దాస్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద గల 108 వాహనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, ఈఎంఈ ఎల్లావుల మధు, సిబ్బంది విమల, అజకుమార్ తదితరులు ఉన్నారు.

ఓటర్లకు గుర్తింపు కార్డులను జారీచేయాలి


- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్న సుదర్శన్ రెడ్డి

భువనగిరి (కలెక్టరేట్), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లందరికీ తపాలా శాఖ ద్వారా గుర్తింపు కార్డులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ ఎన్నికల కమిషన్ కార్యాలయంనుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్లుగా నమోదైన ప్రతిఒక్కరికీ తపాలాశాఖ ద్వారా నూతన గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో వందేళ్ల పైబడిన ఓటర్లను గుర్తించి వారి వయస్సును తగిన ఆధారాలతో సమర్పించాలన్నారు. ఫాం 6, 7, 8 దరఖాస్తులను వేగంగా పరిష్కరించి బూత్‌స్థాయి అధికారులు ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి ఒడిలో..



సూర్యాస్తమయ సమయంలో ఆకాశం అంచులు స్వర్ణవర్ణంతో నిండిపోగా చెరువులోని నీటి అలలపై బంగారు కాంతులు కనువిందు చేశాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పెద్ద చెరువు వద్ద గట్టుపై చెట్లకొమ్మల చాటున నీటిపై కాంతి కిరణాలు విరాజిల్లుతుండగా జీవనగమనంలో ప్రకృతితో కలిసి పాడిగేదెలు అడుగులు కలిపాయి. నీటి అలల మీదుగా దూరంగా మసకబారి కనిపిస్తున్న ఎత్తైన ఎయిమ్స్ భవన సముదాయాల సమూహం.. పల్లె జీవనం మధ్య సమతుల్యాన్ని ఇక్కడి ప్రకృతి దృశ్యాలు ఆవిష్కరించాయి. ఈ ఆహ్లాదకర దృశ్యాలు 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కాయి.

\- బీబీనగర్, ఆంధ్రజ్యోతి





గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

నేరేడుగొమ్ము, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విహారయాత్రకు వచ్చి కృష్ణానదిలో గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం లభ్యమైంది. నేరేడుగొమ్ము ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినెపల్లి మండలం ఖానాపూర్‌కు గ్రామానికి చెందిన పృధ్విరాజ్(30) ఈ నెల 14న స్నేహితులతో కలిసి నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీ కృష్ణా పరివాహక ప్రాంతంలో విహారయాత్రకు వచ్చాడు. పడవలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి నీట మునిగాడు. గజ ఈతగాళ్ల సహకారంతో పోలీసులు రెండు రోజులుగా కృష్ణానదిలో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పృధ్విరాజ్ మృతదేహం లభించింది. మృతదేహాన్ని గజ ఈతగాళ్ల సహాయంతో ఒడ్డుకు చేర్చారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పృధ్విరాజ్ తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రెండు రోజుల క్రితం అదృశ్యం.. బావిలో మృతదేహం

అడ్డగూడూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అదృశ్యమైన వృద్ధుడి మృతదేహం వ్యవసాయ బావిలో లభ్యమైంది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని జానకీపురం గ్రామంలో జరిగింది. ఎస్.ఐ వెంకట్‌రెడ్డి గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. జానకీపురం గ్రామానికి చెందిన కట్కూరి లక్ష్మయ్య(86) ఈ నెల 14వ తేదీన ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదని వారి కుటుంబ సభ్యులు 15వ తేదీన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా లక్ష్మయ్య మృతదేహం వ్యవసాయ బావిలో లభించిందనే సమాచారం వచ్చింది. మృతదేహాన్ని బయటికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా అసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని దహన సంస్కారాల కోసం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జూదరుల అరెస్టు

చివ్వెంల అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని బీబీగూడెంలో గురువారం జరిగింది. ఎస్‌ఐ మహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని బీబీగూడెం శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్‌ఐ తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేశారు. బీబీగూడెం గ్రామానికి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.3వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేపటి నుంచి జువైనల్ కేసుల విచారణ

భువనగిరి టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా జువైనల్ జస్టిస్ బోర్డును ఈ నెల 18న ప్రారంభిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయాధికారి ఏ. జయరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరిలోని పాత బస్టాండ్ సమీపంలోని మునిసిపల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన బోర్డు కార్యాలయంలో వారంలో ఒకరోజు జువైనల్ కేసులను విచారించనున్నట్టు తెలిపారు. భువనగిరి అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ ఇన్‌చార్జి న్యాయమూర్తిగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో సుమారు 70కిపైగా జువైనల్ కేసులు ఉన్నాయి. విచారణ నిమిత్తం ఇప్పటివరకు నల్లగొండకు వెళ్తున్న యాదాద్రిభువనగిరి జిల్లా జువైనల్ కక్షిదారులు ఇకనుంచి భువనగిరిలోనే విచారణకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారికి దూరభారం తప్పనుంది. జువైనల్ బోర్డులో ఇద్దరు సభ్యుల నియామానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో నల్లగొండకు జిల్లా జువైనల్ బోర్డు సభ్యుడు మోహన్‌రావు జిల్లా ఇన్‌చార్జి సభ్యుడిగా విచారణలో పాల్గొననున్నారు.

అనుమానితులపై సమాచారం ఇవ్వాలి : ఏసీపీ

యాదగిరిగుట్ట రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అనుమానితులు తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. డ్రగ్స్ సైబర్ మోసాలు, గంజాయిపై యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో యువకులు, గ్రామస్థులకు గురువారం అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి సేవించి జీవితాలను బలిచేసుకోవద్దన్నారు. వాటిని విక్రయించినా, సేవించినా వెంటనే పోలీసులు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా ప్రతిఒక్కరూ సీసీ కెమోరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాటి ద్వారా దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి శిక్షించవచ్చునని అన్నారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 112కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బొడ్డుపల్లి భాస్కర్, ఎస్‌ఐలు సుధాకర్, యాదయ్య, కృష్ణస్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వివాహిత బలవన్మరణం

యాదగిరిగుట్ట రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో గురువారం జరిగింది. సీఐ బొడ్డుపల్లి భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం... యాదగిరిగుట్ట మునిసిపాలిటి పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన ఈర్ల స్వప్న(35) నాలుగు సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకుంది. స్వప్నకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వప్న తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎమ్మెల్యే గారూ.. జర మా'గోడు' చూడరూ

మునుగోడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సానబండ ఆవాసగ్రామ రోడ్డు పూర్తి అధ్వానంగా మారింది. దీంతో గ్రామ ప్రజలు రాకపోకలకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా రోడ్డు బాగు కాలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమస్యను ఎత్తిచూపుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఫొటోతో ఫ్లెక్సీతో పేరుతో గురువారం మధ్యాహ్నం సమయంలో మునుగోడు- చండూరు ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి సానబండకు వెళ్లే రోడ్డులో ఉంచారు. 'జర మాగోడు చూడరా ఎమ్మెల్యే గారు.. మా ఊరి రోడ్డు కోసం చిన్న ప్రయత్నం' అంటూ రాసి ఉన్న ఫ్లెక్సీ ఉంచారు.



సానబండ ఆవాసగ్రామ రోడ్డుపై ఉంచిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీ

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి





రోదిస్తున్న కుటుంబసభ్యులు, వెంకటేష్(ఫైల్)

కొండమల్లేపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో యువ రైతు మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన జటమోని శ్రీను, వెంకటమ్మ దంపతుల పెద్ద కుమారుడు జటమోని వెంకటేష్(23) గురువారం ఉదయం తన వ్యవసాయ పొలాన్ని చూడడానికి బావి వద్దకు వెళ్లాడు. అప్పటికే అక్కడ విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నాయి. ఈ క్రమంలోని వెంకటేష్ కాలికి విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. కుమారుడు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పొలం వద్దకు వచ్చి చూడగా వెంకటేష్ విగతజీవిగా పడి ఉన్నాడు. విద్యుత్ తీగలు పడి ఉండడంపై నాలుగు రోజుల క్రితం ఏఈ, జూనియర్ లైన్‌మన్‌కు ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగిందని కుటుంబసభ్యులు ఆరోపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

మృతదేహంతో విద్యుత్ ఉప కేంద్రం ఎదుట ధర్నా

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే వెంకటేష్ మృతిచెందాడని ఆరోపిస్తూ బంధువులు కొండమల్లేపల్లిలోని విద్యుత్ ఉప కేంద్రం ఎదుట మృతదేహంతో ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ అజ్మీరా రమేష్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి అక్కడికి చేరుకొని నచ్చజెప్పి ధర్నా విరమింపజేయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చేతికొచ్చిన కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. వెంకటేష్ తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

ఇనుప తీగపై దుస్తులు ఆరేస్తుండగా..

మిర్యాలగూడ అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతిచెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు, తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సిరిశాల నర్సమ్మ(58) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. బుధవారం పనికి వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్న ఆమె ఇంటి ఆవరణలోని ఇనుప తీగపై తడి దుస్తులు ఆరేస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా జరిగి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు రాత్రి 9గంటల తర్వాత విద్యుదాఘాతానికి గురికాగా, స్థానికులు గమనించలేదు. గురువారం ఉదయం తోటి కూలీలు పనికి పిలిచేందుకు ఇంటికివెళ్లగా నర్సమ్మ ఇంటి ఆవరణలో విగతజీవిగా పడి ఉంది. గమనించిన స్థానికులు వృద్ధురాలి నివాసానికి కొంత దూరంగా నివాసముంటున్న కుమారుడు లింగయ్యకు సమచారమిచ్చారు. నర్సమ్మ భర్త మల్సూర్ గతంలో మృతిచెందాడు. ఒంటరిగా ఓ గదిలో నివాసముంటూ కూలిపనులకు వెళ్లి జీవనం సాగిస్తోంది. ఈ సంఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని రూరల్ పోలీసులు తెలిపారు.

21 నుంచి పోలీస్ ఫ్లాగ్‌డే కార్యక్రమాలు

సూర్యాపేటక్రైం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు సూర్యాపేట జిల్లాలో పోలీస్‌ఫ్లాగ్‌డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కొత్తపల్లి నర్సింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ జిల్లావ్యాప్తంగా నిర్వహించే ఫ్లాగ్‌డే కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు భాగస్వాములై పోలీసులకు నివాళులర్పించాలన్నారు. పోలీసుల విధులు, టెక్నాలజీ ఉపయోగం, ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరం, అమరుల కుటుంబాలను సందర్శిస్తామని తెలిపారు. పోలీసుల ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 'డ్రగ్స్ నివారణలో పోలీస్ పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండగలరు' అనే అంశాలపై ఆన్‌లైన్‌లో 500 వాక్యాల్లో వ్యాసం రాయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

24 గంటల్లో పుస్తెలతాడు దొంగ పట్టివేత

● మహిళపై దాడి చేసిన బంగారు పుస్తెలతాడు అపహరణ



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

శాలిగౌరారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మహిళపై దాడి చేసి బంగారు పుస్తెలతాడును అపహరించిన నిందితుడిని పోలీసులు 24 గంటల్లో పట్టుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను గురువారం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని శాలిగౌరారం పోలీసు సర్కిల్ కార్యాలయంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి వెల్లడించారు. నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన ఆకుల సావిత్రమ్మ బుధవారం మాదారం గ్రామ శివారులో ఉన్న తన పొలానికి నడుచుకుంటూ వెళ్తుండగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన నాగుల శ్రీనివాస్ స్కూటీపై వచ్చి ఆమెపై దాడి చేసి ఐదు తులాల బంగారు పుస్తెలతాడు చోరీ చేసి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శాలిగౌరారం ఎస్‌ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్, శాలిగౌరారం సీఐల ఆధ్వర్యంలో నాలుగు బృందాలు ఏర్పాటు చేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని కోణాల్లో నిందితుడి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ఆచూకీలో భాగంగా నిందితుడు నాగుల శ్రీనివాస్ గురువారం ఉదయం నల్లగొండలో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని పట్టుకొని విచారించగా చోరీ చేసిన విషయం ఒప్పుకున్నాడు. తాను నల్లగొండలోని పద్మానగర్‌లో ఉంటున్నట్లు తెలిపారు. తన ఇద్దరు అమ్మాయిల పెళ్లిళ్లు చేశానని, భార్య ఆరోగ్యం బాగాలేనందున అప్పులు చేశానని నిందితుడు చెప్పాడు. ఈ క్రమంలో బుధవారం ఓగోడు నుంచి మాదారం వెళ్తున్న మహిళను గుర్తించి లిఫ్ట్ పేరుతో స్కూటీపై ఎక్కించుకొని మార్గమధ్యలో దింపి దాడి చేసి పుస్తెల తాడును చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. చోరీ చేసిన బంగారు పుస్తెలతాడును నల్లగొండలోని ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో తాకట్టు పెట్టి రూ. 3.11లక్షలు రుణం తీసుకొని రూ.61 వేలు తన సొంత అవసరాలకు వాడుకొని రూ.2.50లక్షలు నేరాలు చేయడానికి తన వద్ద ఉంచుకున్నాడని డీఎస్పీ తెలిపారు. నగదు, స్కూటీని, దాడి చేసిన ఇనుప రాడ్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, నకిరేకల్ సీఐ వెంకటేశ్వర్లు, శాలిగౌరారం, నకిరేకల్, కేతేపల్లి ఎస్‌ఐలు డి. సైదులు, లచ్చిరెడ్డి, ఉప్పల సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చాయ్ అడ్డాల్లో గంజాయి వాసన?

సిగరెట్ల ముసుగులో గంజాయి పీలుస్తున్న ఆకతాయిలు

భువనగిరి టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కొన్ని చాయ్ అడ్డాలు గాడి తప్పి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఫ్రాంఛైజ్ విధానంలో టీ అడ్డాలు ఏర్పాటు చేసుకున్నారు. పట్టణాలు, గ్రామాల్లో చౌరస్తాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలతో పాటు శివారు ప్రాంతాలు, రహదారుల వెంట కొంత కాలంగా టీ అడ్డాలున్నాయి. కొన్ని అడ్డాలు సక్రమంగానే కొనసాగుతున్నప్పటికీ మరికొన్ని గంజాయి వాసనతో గుప్పుమంటున్నాయి. కొన్ని అడ్డాల పరిసరాలు శుభ్రంగా ఉంటున్నప్పటికీ మరికొన్ని అడ్డాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. పీల్చి పడేసిన సిగరెట్లు, టీ కప్పులు ఇతర వ్యర్థాలు పేరుకుపోతూ పరిశుభ్రతకు ఆటంకంగా మారుతున్నాయి. దీంతో చాయ్, కాఫీ, బిస్కెట్స్ సమోసా తదితర స్నాక్స్‌తో రిలాక్స్ కోసం అడ్డాలకు వెళ్లాలనుకుంటున్న కొద్దిమంది వెనకాడుతున్న పరిస్థితి నెలకొంది. కొన్ని చాయ్ అడ్డాలు ఆకతాయిల గంజాయి వాసనతో గుప్పుమంటున్నాయి. కొద్దిమంది చాయ్ అడ్డాల్లో గంటల తరబడి ఉంటూ గంజాయి నింపిన సిగరెట్లు పీల్చుతున్నారు. మిగిలిన సిగరెట్ పీకలను అక్కడే పడేస్తున్నారు. ఈ తతంగం కొంతమంది అడ్డాల నిర్వాహకుల కనుసన్నల్లోనే జరుగుతుండగా మరి కొన్నింటిలో మాత్రం చాయ్ పేరిట గుమికూడుతూ తమపని కానిచ్చుకొని పోతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా అడ్డాల నిర్వాహకులు, అధికారులు అప్రమత్తం కాకుంటే గంజాయి విక్రయాలు, సేవించడం మరింతగా ప్రబలే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిఘా ఉంచాం



కొన్ని టీ అడ్డాల వద్ద కొద్దిమంది రహస్యంగా గంజాయి సిగరెట్లు తదితర మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్టు వస్తున్న ఫిర్యాదులతో వాటిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాం. కొన్ని అడ్డాల్లో ఆకస్మిక తనిఖీలు చేశాం. చాయ్ అడ్డాల నిర్వహకులు జాగ్రత్తలు పాటించాలి. సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి 9వరకు చాయ్ దుకాణాలు మూసివేయాలి. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారం ఇవ్వాలి.

● ఎం, రమేష్, ఇన్‌స్పెక్టర్, భువనగిరి టౌన్.

కేటీఆర్‌పై పోలీసులకు ఫిర్యాదు



కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

భువనగిరి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముందుగా కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేక కేటీఆర్ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆరోపించారు.

ప్రమాదం.. తప్పని ప్రయాణం

● వానొస్తే నాలుగు గ్రామాలకు రాకపోకలు బంద్ ● వర్షాలకు తెగిన బంకాపురం కల్వర్టు ● విద్యార్థులకూ తప్పని వాగు కష్టాలు ● గతంలో వాగు దాటుతూ నీటిలో జారిపడి మహిళ మృతి

వర్షం వస్తే ఆ నాలుగు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ప్రమాదమే అయినా తప్పని పరిస్థితుల్లో వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని నిడమనూరు నుంచి బంకాపురం, వెనిగండ్ల, సూరెపల్లి గ్రామాలకు వెళ్లేందుకు ఉన్న వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, నిడమనూరు)



నిడమనూరు-బంకాపురం గ్రామాల మధ్య చిలుకల వాగుపై తెగిన కల్వర్టు మీదుగా వెళ్తున్న విద్యార్థులు

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని నిడమనూరు-బంకాపురం గ్రామాల నడుమ చిలుకల వాగుపై పూర్వకాలంలో నిర్మించిన కల్వర్టు పూర్తిగా ధ్వంసమై ప్రమాదస్థితికి చేరింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో ఇటీవల కురిసిన వర్షాలకు అనేకసార్లు తెగిపోయింది. మండలంలోని బంకాపురం, వెనిగండ్ల, సూరేపల్లి తదితర గ్రామాల ప్రజలు ఈ కల్వర్టు మీదుగా మండలకేంద్రానికి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. భారీ వర్షాలు కురవడంతో పాటు నిడమనూరు చెరువు నిండి అలుగు పోస్తే కల్వర్టు మీదుగా ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తుంటుంది. దీంతో వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. 14వ మైలురాయి చెక్‌పోస్టు మీదుగా ఆయా గ్రామాలకు ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు పొంగడంతో అనేకసార్లు రాకపోకలు నిలిచిపోయాయి. కల్వర్టు పూర్తిగా శిథిలం కావడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. కల్వర్టు తెగిపోయి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పూర్తిగా శిథిలమై ప్రమాదస్థితిలో ఉన్న బంకాపురం కల్వర్టు మీదుగా ప్రమాదమని తెలిసినా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఉంది. ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు వరద నీరు ముంచెత్తిన కల్వర్టు మీదుగా నడుస్తున్నారు. గతంలో నిడమనూరు ఆదర్శ పాఠశాలలో వాచ్‌ఉమెన్‌గా పని చేస్తున్న ఓ మహిళ వాగు దాటుతూ ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి గూనల్లో ఇరుక్కుని మృతిచెందింది. భార్య మరణాన్ని తట్టుకోలేక ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. బంకాపురం గ్రామానికి చెందిన ఓ రైతు ట్రాక్టర్ కూడా కల్వర్టులో పడిపోయింది. గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా టెండర్లు ఖరారు కాకపోవడంతో నిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం కూడా రూ.మూడు కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదలు పంపినట్లు అధికారులు చెబుతున్నారు. కల్వర్టు స్థానంలో సత్వరమే వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వంతెన నిర్మించాలి



నిడమనూరు-బంకాపురం గ్రామాల మధ్య కల్వర్టుపై వంతెన నిర్మించాలి. ఈ కల్వర్టు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా వంతెన నిర్మించడం లేదు. వర్షాలు కురిసినప్పుడల్లా రాకపోకలు నిలిచిపోవడంతో అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వాగుపై వంతెన నిర్మించాలి.

● కొప్పెర నాగయ్య, బంకాపురం గ్రామం.

గాడ్సే ఆరాధకులే కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం

● ప్రజల్లో కాంగ్రెస్‌కు బలం పెరిగింది
● ఏఐసీసీ పరిశీలకుడు బిశ్వంత్ రాజా మహతి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకుడు బిశ్వంత్ రాజా మహతి, వేదికపై ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గాడ్సే ఆరాధకులే కాంగ్రెస్ పార్టీపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని ఏఐసీసీ పరిశీలకుడు బిశ్వంత్ రాజా మహతి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సంఘటన్ సృజన్ అబియాన్ కార్యక్రమం లో భాగంగా పీసీసీ కోఆర్డినేటర్ వెంకటరమణతో కలిసి డీసీసీ ప్రెసిడెంట్ ఎన్నికపై అభిప్రాయాలు సేకరించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, మహిళా యూ త్, కార్మిక, విద్యార్థి విభాగాల నేతలు, కాంగ్రెస్ ముఖ్యనేతలతో సమావేశమై మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రజలకోసం ప్రాణం ఇచ్చిన గాంధీని చంపిన గాడ్సేను కీర్తించే వారు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షణ, దేశ సంపద రక్షణ కోసం రాహుల్‌గాంధీ పోరాడుతున్నారని అన్నారు. దేశంలో 5000 కిలో మీటర్ల పాదయాత్రచేసి బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్‌కు ప్రజాబలం పెంచారన్నారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో రాహుల్ గాంధీని ప్రధానిచేసే దిశగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు. రికార్డుస్థాయి మెజార్టీతో నల్లగొండ ఎంపీని గెలిపించారన్నారు. పార్టీ అభివృద్ధికి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ దేశ ప్రజలకు కాంగ్రెస్ పాలనలోనే మేలు జరిగిందన్నా రు. జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయరంగాన్ని బలోపేతం చేశారన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలవల్ల ప్రజలకు జరిగిన మేలును వివరించాలన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్ష పదవికి చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగం యాదవ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, మైనార్టీ నాయకులు సలీం తదితరులు నామినేషన్లు అందజేశారు. అనంతరం గుండెపోటుతో మరణించిన మాజీ కౌన్సిలర్ రామకృష్ణ సంస్మరణసభకు హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, నాయకులు స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, గాయం ఉపేందర్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, సైదులు, జానకిరాంరెడ్డి, అజహర్, పోలగాని వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్: డీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని కోరుతూ ఏఐసీసీ పరిశీలకుడికి కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, కుప్పాల సుబ్బారావు, పగిడిమర్రి గోవర్ధనాచారి, బి. కిరణ్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి తన పేరును పరిశీలించాలని కోరుతూ కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ ఎంఏ సలీం ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు అందజేశారు.

శిక్షకుడిగా..న్యాయనిర్ణేతగా..

● రిఫరీగా రాణిస్తున్న మఠంపల్లి ఉపాధ్యాయుడు


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న పీడీ సీతారాంరెడ్డి

మఠంపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : బాల్యం నుంచే వాలీబాల్‌పై ఉన్న మక్కువతో జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదిగారు సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన మన్నెం సీతారాంరెడ్డి. క్రీడలపై తనకున్న అభిరుచితో బీఎస్సీ బీపీఈడీ పూర్తిచేసి వ్యాయామ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించారు. వృత్తిధర్మాన్ని నెరవేరుస్తూనే వాలీబాల్ శిక్షణను ప్రవృత్తిగా ఎంచుకొని మహిళా జట్లకు తర్ఫీదు ఇస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. పలుమార్లు రాష్ట్రస్థాయి క్రీడలకు న్యాయ నిర్ణేత(రిఫరీ)గా, ఎస్‌జీఎఫ్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు పరిశీలకుడిగా (అబ్జర్వర్)గా కూడా వ్యవహరించారు. ఐదేళ్లుగా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వేసవి లో నిర్వహించే క్రీడల శిక్షణ శిబిరంలో ఉచితంగా సేవలు అందిస్తున్నారు. 2023 సెప్టెంబరు 5న జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుతం చిలుకూరు మండలం పాలె అన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీ (ఫిజికల్ డైరెక్టర్)గా పని చేస్తున్నారు. 2015 నుంచి వాలీబాల్ కోచ్‌గా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రిఫరీగా వ్యవహరిస్తున్న సీతారాంరెడ్డి ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన అ డర్-17 బాల, బాలికల రాష్ట్ర టోర్నమెంట్‌కు పరిశీలకుడిగా వ్యవహరించారు. ఇప్పటి వరకు శిక్షణ ఇచ్చిన విద్యార్థుల్లో ఆరుగురు జాతీయ స్థాయికి, 40 మంది రాష్ట్రస్థాయికి రగ్బీలో 20 మంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సీతారాంరెడ్డి తెలిపారు. 2023లో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో సూర్యాపేట మహిళా జట్టుకు కోచ్‌గా వ్యవహరించానని, జిల్లా స్థాయిలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకోవడం ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు.



శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది

వృత్తిధర్మాన్ని నెరవేరుస్తూనే వాలీబాల్‌లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది. తన వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఉన్నత స్థాయి ఎదగి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాలనదే లక్ష్యం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలను అందిస్తా.
-మన్నెం సీతారాంరెడ్డి , పీడీ

వీధివ్యాపారులకు భరోసా

● పీఎం స్వనిధితో ఆర్థిక బలోపేతం


సూర్యాపేటలో రోడ్డు పక్కన వీధి వ్యాపారులు

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేటటౌన్)

ప్రధాన మంత్రి స్వనిధి రుణాలతో వీధివ్యాపారులు అభివృద్ధి బాటలో పయనిస్తున్నారు. ప్రధానమంత్రి స్వనిధి రుణా లు తీసుకుంటున్న అర్హులైన వీధివ్యాపారులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. ముఖ్యంగా మునిసిపాలిటీ పరిధిలో వీధుల వెంట చిరువ్యాపారాలు చేసుకునే వ్యా పారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రధాన మంత్రి స్వనిధి రుణాల దరఖాస్తులను ఆహ్వానించింది. గత 5సంవత్సరాల నుంచి వీధివ్యాపారులు ఈ రుణాలు పొందుతున్నారు. వీధివ్యాపారులకు అందించే ఈ రుణాలను లోక్ కళ్యాణ్ మేళాతో అందిస్తున్నారు. సామాజిక భద్రత కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు అనుసంధానం చేసి, ఆపథకాలకు అర్హులుగా ఎంపిక చేస్తారు.

పెరుగుతున్న ఆసక్తి

గతనెల 17వతేదీ నుంచి ఈనెల 2వ తేదీ వరకు వీధి వ్యాపారులకు రుణాల ప్రక్రియపై శిబిరాలు నిర్వహించారు. అయితే గత ఐదేళ్లుగా వీధి వ్యాపారులకు రుణాలు అందిస్తుండగా ఈ ఏడాది రుణాలు తీసుకునే అర్హులైన వారు పెరిగారు. లోక్ కళ్యాణ్ పేరుతో అందించే రుణాల మొత్తాన్ని కూడా పెంచారు. మొదటి విడతలో రూ. 10వేలు అందజేయగా ప్రస్తుతం లోక్ కళ్యాణ్ మేళాతో రూ.15 వేలకు పెంచారు. మొదటి విడత సక్రమంగా చెల్లిస్తే తిరిగి రూ. 25వేలు అదేవిధంగా మూడో విడతలో రూ.50వేలు అందిస్తున్నారు. జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరమలగిరి, నేరేడుచర్ల మొత్తం 5మునిసిపాలిటీలు ఉన్నాయి. వీటిలో మొత్తం వీధివ్యాపారులు 11,610 మంది ఉన్నారు. వీరంతా రుణాలు తీసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అర్హులైన వీధి వ్యాపారులు లోక్‌కళ్యాణ్‌మేళా పేరుతో అందిస్తున్న రుణాలను స్వీకరించి ఆర్థికంగా బలోపేతం కావాలి. సక్రమంగా రుణాలు చెల్లించినట్లయితే అధిక రుణాలు పొందే అవకాశం ఉంది.
- హన్మంతరెడ్డి, మునిసిపల్ కమిషనర్, సూర్యాపేట

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 'ఆదర్శ' విద్యార్థులు


గుండాలలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


గుండాల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేం ద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు ఎంపిక య్యారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సర విద్యార్థి అల్లె అనుష్క(కబడ్డీ), ఎంపీసీ మొదటి సంవత్స రం విద్యార్థి కొర్న సాత్విక, మాలవిక(వాలీబాల్) రాష్ట్ర స్థాయి అండర్ -19 పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాము తెలిపారు. ఈసందర్భంగా గురువారం వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వ్యా యామ ఉపాధ్యాయులు మహేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆత్మకూర్ (ఎస్) విద్యార్థిని


సుప్రియ

ఆత్మకూర్(ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో మోడల్ స్కూల్ విద్యార్థిని వి.సుప్రియ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సుప్రియను ఆయన అభినందించి ఆయన మాట్లాడారు. సుప్రియ పట్టుదలతో రాష్ట్ర స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాక్షించారు. సుప్రియ 10వ తరగతి చదువుతోంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూతం యాకమల్లు, శ్రీను, కృష్ణయ్య, కరుణాకర్, జ్యోతి, సుధాకర్, తిరుమల్లేష్, గణేష్‌బాబు, శ్రీధర్, రంగారెడ్డి, సంతోష్, లక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత


మూసివేసిన నాగార్జునసాగర్ గేట్లు

నాగార్జునసాగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక తగ్గింది. దీంతో ప్రాజెక్టు అధికారులు క్రస్ట్ గేట్లను గురువారం మూసివేశారు. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 589.30 అడుగులు (309.9534 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10040 క్యూసెక్కుల నీటిని, ఎడమకాల్వ ద్వారా 7852 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 34,713 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 53,805 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 63,805 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతోంది. సాగర్ నుంచి వరదకాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు.

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి ప్రాజెక్టులో చేరుతోంది. గురువారం సాయంత్రానికి 3613. 17క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయ్యింది. ప్రాజెక్టు 3,8 నంబరు క్రస్టుగేట్లను 2 అడుగుల మేర ఎత్తడం ద్వారా 2748.70క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రాజెక్టు కుడి, ఎడ మ కాల్వల ఆయకట్టుకు విడుదలవుతున్నమరో 195.12క్యూసెక్కుల నీటిని కలుపుకుని ప్రాజెక్టు నుంచి 2995.44 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 644.40అడుగులు(4.30టీఎంసీలు)గా ఉంది.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వా మి వారి దివ్యక్షేత్రంలో నిత్య కైంకర్యాలు గురువారం వైభవంగా నిర్వహించారు. అష్టభుజి ప్రాకార మండపంలో స్వామివారిని దివ్యమనోహరంగా అలంకరించిన అర్చ కులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్టింపజేసి, విష్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణ తంతు నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. ప్రభాతవేళ గర్భాలయంలో స్వామిఅమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చనలు చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో జరిగాయి. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వా మికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 11,30,030 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో గుగులోతు రవినాయక్ తెలిపారు.

శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు


శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

మేళ్లచెర్వు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలోని శివాలయంలో లింగాన్ని గురువారం సూర్యకిరణాలు తాకాయి. బహుళదశమి రోజున పరమశివుడికి ప్రీతి ప్రదమైన కార్తీకమాసానికి ఆరంభానికి, శుభసూచికగా సూర్యోదయం అనంతరం ఉదయం 6.30 నుంచి 6.45 నిమిషాల వర కు స్వామి వారి పాదాల నుంచి మూల విరాట్ మొత్తాన్ని సూర్యకిరణభిషేకాలు జరిగాయి. ప్రతి సంవత్సరం కార్తీకమాసానికి, మహాశివరాత్రికి ఐదు రోజుల ముం దు నుంచి శివలింగానికి సూర్యకిరణాభిషేకాలు జరుగుతుంటాయని ఆలయ అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ తెలిపారు. సూర్యకిరణాలు తాకిన స్వామివారిని చూడటానికి భక్తులు బారులు తీరి స్వామి వారికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకం, నిర్వహించారు. కార్యక్రమంలో శివభక్తులు, అయ్యప్ప భక్తులు, సాదారణ భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి


బంద్ పోస్టర్ అవిష్కరిస్తున్న బీసీ జేఏసీ నాయకులు

నల్లగొండ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం (రేపు) రాష్ట్ర బంద్‌కు విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బంద్ విజయ వంతం చేయాలని రూపొందించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంద్‌ను విజయవంతం చేయడానికి నేడు నల్లగొండ ఎన్‌జీ కళాశాల గ్రౌండ్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు, ఈ ర్యాలీలో అన్ని రాజకీయ పార్టీలు, బీసీ,ఎస్సీ సంఘాలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బీసీ న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో

18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన జిల్లా కోర్టు ఆవరణలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు జెనిగల రాములు, గిరి లింగయ్య గౌడ్ మాట్లాడుతూ బంద్‌కు ప్రతి ఒక్కరూ సంఘీభావం ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు మల్లేపల్లి ఆది రెడ్డి, జవహర్‌లాల్, నేతి రఘుపతి, ఎండీ నజీరుద్దిన్, సత్తయ్యపాల్గొన్నారు.

సహకార కుబేర డిపాజిట్లకు అధిక వడ్డీ

● డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి


డిపాజిట్ల మహోత్సవం ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్

మునుగోడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సహకార బ్యాంకుల్లో కుబేర డిపాజిట్లకు అధిక వడ్డీ ఇస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేంద్ర సహకార బ్యాంకు మునుగోడు బ్రాంచ్ గురువారం ఆధ్వర్యంలో పక్షం రోజుల పాటు నిర్వహించే సహకార కుబేర డిపాజిట్ల మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకులో 222 రోజులు కాలపరిమితికి డిపాజిట్లు చేసిన ప్రతి ఖాతాదారులకు 7.5% వడ్డీ, సీనియర్ సిటీజన్లకు 8.15%వడ్డీ చొప్పున ఇవ్వనున్నట్లు వివరించారు. బ్యాంకు ద్వారా పంటలు, వ్యవసాయ భూ ములు తాకట్టు, ఇంటి నిర్మాణాలతో పాటు మహిళా సంఘాలకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇచ్చే రుణాలు, కుబేర డిపాజిట్లకు అధిక వడ్డీలను ఖాతాదారులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. డీసీసీబీ మేనేజర్ రాగిని, సూపర్‌వైజర్ నరేష్, అకౌంటెంట్ ఆసినా, నిఖిత, పీఏసీఎస్ కార్యదర్శి సుఖేందర్, అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామినాథ్, లింగస్వామి, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న మణికంఠరెడ్డి

నల్లగొండ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో విద్యార్థుల ఫీజు బకాయిలు మొత్తం విడు దల చేయకపోతే ప్రభుత్వంపై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల అంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

2న సాయిబాబా జీవిత చరిత్ర సంపూర్ణ నాటక ప్రదర్శన


సాయిబాబా ఆలయంలో మాట్లాడుతున్న కేవీబీ స్వామి, రమణమూర్తి

చిట్యాలరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సాయిబాబా జీవిత చరిత్ర సంపూర్ణ నాటక ప్రదర్శన నవంబరు 2వ తేదీన నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు సాయిగురు కేవీబీ స్వామి, సాయిపురోహిత్ వి.రమణమూర్తి తెలిపారు. చిట్యాల మండలం వట్టిమర్తి బస్‌స్టేజీ సమీపంలో రహదారి పక్కన గల సాయిబాబాఆ లయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్న హారతి కార్యక్రమం అనంతరం వారు భక్తులనుద్దేశించి మాట్లాడారు. సంపూర్ణ మానవత్వంతో మనిషిని మనిషిగా ప్రేమించడమే సాయి పూజ అని అదే దైవత్వమన్నారు. నవంబరు 2వ తేదీన ప్రదర్శనలో భాగంగా మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6గంటల వరకు అఖండ సాయినామ సంకీర్తన నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసి సాయిబాబా ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాయిసేవకులు హైమా, వాణి, నర్మద, డాక్టర్ గాంధీ, సేవకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా అనిల్‌కుమార్



భువనగిరి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : భువనగిరికి చెందిన అంతర్జాతీయ మాస్టర్ క్రీడాకారుడు, ఏఆర్‌హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్‌కుమార్ వరంగల్‌లో మూడు రోజులపాటు జరుగుతున్న ఇండియన్ ఓపెన్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు జాతీయస్థాయి సాంకేతిక అధికారిగా ఎంపికయ్యారు. ఇతను గతంలో పలు అంతర్జాతీయ పోలీస్, ఇతర అట్లాంటిక్ టోర్నీల్లో మెడల్స్ సాధించి గుర్తింపు పొందారు. బుధవారం ప్రారంభమైన టోర్నీ శుక్రవారం ముగియనుంది. టోర్నీలో వచ్చే సాంకేతిక ఫిర్యాదులపై ఆయన పరిశీలించి పరిష్కరించనున్నారు. అరుదైన గౌరవం దక్కిన అనిల్‌కుమార్‌ను శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

'రిజర్వేషన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలం'

శాలిగౌరారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు రాపాక రాజు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు విద్య, ఉపాధి కల్పించడంలో మోసం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42శాతం ఇచ్చి తమ నిజాయతీ చాటుకోవాలన్నారు.

క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థికసాయం

నార్కట్‌పల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన క్లాస్‌మేట్ కుటుంబానికి సహచర మిత్రులు అండగా నిలిచారు. నార్కట్‌పల్లి జడ్పీహెచ్ఎస్ 1987-88 విద్యా సంవత్సరానికి చెందిన మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన సిగ స్వామి ఇటీవల మృతి చెందాడు. అతని కుటుంబాన్ని ఆదుకోవాలనుకున్న అతని క్లాస్‌మేట్స్ విరాళాలు రూ.36వేలు సేకరించి, అతని కుమార్తె వివాహం సందర్భంగా గురువారం కుటుంబసభ్యులకు అందజేశారు.

అలుగునీటితో అష్టకష్టాలు

- నిండిన ఏపీ లింగోటం చెరువు
- అలుగు పోస్తుండటంతో పొలాలకు వెళ్లేందుకు రైతుల ఇక్కట్లు
- కల్వర్టు ఏర్పాటు చేయాలని విన్నపం

నార్కట్‌పల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నిండిన చెరువును చూసి ఆనందపడాలో అలుగు పోయడం వల్ల తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు అసౌకర్యంగా మారిందని బాధపడాలో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఏదో ఒక్క రోజు ఈ సమస్య తీరిపోద్దనుకుంటే రోజుల తరబడి అలుగు నీరు మట్టి రోడ్డుపై పారుతుండటం రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుండటంతో ఏమి చేయాలో రైతులకు పాలుపోవటం లేదు. నార్కట్‌పల్లి మండలంలోని ఏపీలింగోటం గ్రామానికి చెందిన రైతులదీ బాధ. కొన్నేళ్లుగా ఆ గ్రామానికి చెందిన చెరువు నిండిన దాఖలాలు లేవు. అయితే రైతుల సాగునీటి కష్టాలను తీర్చేందుకు చెరువులను ఉదయసముద్రం నీటితో నింపాలనే ఎమ్మెల్యే వేముల వీరేశం విజ్ఞప్తితో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బీ.వెల్లెంల ఉదయ సముద్రం రిజర్వాయర్ నుంచి కుడి కాల్వ ద్వారా నీటి విడుదల చేశారు. నార్కట్‌పల్లి, ఎం.ఎడవల్లి చెరువులు నిండి వరద నీరు ఏపీలింగోటం చెరువుకు చేరుతోంది. దీనికి తోడు భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ నుంచి వస్తున్న వరదకు ఏపీలింగోటం చెరువు నిండి అలుగుపోసింది. అయితే అలుగు నీటి ప్రవాహంతో ఏపీ లింగోటం గ్రామం నుంచి పోతినేనిపల్లి, నెమ్మాని గ్రామాలకు వెళ్లే మట్టి (లింకు)రోడ్డు దెబ్బతిన్నది. దీనికి తోడు మోకాలు లోతులో రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాలతో పాటు అటు వైపే ఉన్న తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు ఏపీలింగోటం గ్రామ రైతులు, వాహన చోదకులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

కల్వర్టు నిర్మాణమే శరణ్యం

లింకురోడ్డుపై ఏపీలింగోటం చెరువు అలుగు నీరు ప్రవహిస్తూ రాకపోకలకు అసౌకర్యంగా మారిన సమస్యకు కల్వర్టు నిర్మాణమే శాశ్వత పరిష్కారమని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. గతంలో అంటే బీ.వెల్లెంల ఉదయ సముద్రం నీటి రాక వచ్చేది కాదని, ఇప్పుడు ఆ నీటి విడుదలతో పాటు కురుస్తున్న వర్షాలకు భారీ వరద వచ్చి చెరువు నీరు అలుగు పోస్తుంది. ఇకపై కూడా ఇదే సమస్య ఎదురవుతుందని రైతులు చెబుతున్నారు. ఈ సమస్యకు రోడ్డుపై చెరువు నీరు పారే చోట కల్వర్టు నిర్మాణమే శాశ్వత పరిష్కారమని రైతులు పేర్కొంటున్నారు.

షెడ్లలోకి వరద

- నిర్వాసితులైన సురభి కళాకారులు

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి పెద్ద చెరువు అలుగుపోయడంతో సురభి కళాకారుల షెడ్లు ముంపునకు గురయ్యాయి. దీంతో ఇందులో నివసిస్తున్న కళాకారులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు బీ.వెల్లెంల ఉదయసముద్రం రిజర్వాయర్ నుంచి కుడికాల్వ ద్వారా నార్కట్‌పల్లి పెద్ద చెరువుకు తాత్కాలిక కాల్వ ద్వారా సాగునీటి విడుదల జరుగుతోంది. నార్కట్‌పల్లి పెద్ద చెరువు నిండటంతో పాటు గొలుసుకట్టుగా ఉన్న ఎం.ఎడవల్లి, ఏపీలింగోటం చెరువులు కూడా నీటితో నిండాయి. అయితే నార్కట్‌పల్లి పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగుపోస్తుండటంతో చెరువుకు ఎడమవైపు ఉన్న అలుగు ద్వారా మత్తడి దుమికిన నీరు దిగువ ఆయకట్టు వైపునకు ప్రవహించింది. అయితే ఇదే దారిలో లోతట్టు ప్రదేశంలో సురభి కళాకారులు తాత్కాలిక షెడ్డులు వేసుకుని నివాస ముంటున్నారు. అడపాదడపా నాటకాలు వేసే అవకాశం లభిస్తే వాటిని ప్రదర్శిస్తూ లేకుంటే పస్తులుంటూ ఇబ్బంది పడుతున్నారు. ఇదే సమయంలో చెరువు అలుగునీరు కళాకారులు ఉంటున్న షెడ్లలోకి వచ్చింది. దీంతో నిత్యావసర వస్తువులు నాటకాలు ప్రదర్శించేందుకు అలంకరించే వస్త్రాలు, పరికరాలు కొన్ని తడిచిపోయాయి. అసలే ఇబ్బంది పడుతున్న తమకు ఈ పరిస్థితి మరింత ఇబ్బందికి గురి చేసిందని ప్రభుత్వం, స్థానికులు తమకు పునరావాసం కోసం సాయం చేయాలని సురభి నాటక సంస్థ శ్రీ విజయభారతి నాట్యమండలి కార్యదర్శి ఉపేందర్ కోరుతున్నారు.




సురభి షెడ్డులోకి వచ్చిన నార్కట్‌పల్లి పెద్ద చెరువు అలుగు నీరు

'పది'లో మెరుగైన ఫలితాలు సాధించాలి

- డీఈవో భిక్షపతి



విద్యార్థిని పాఠ్యాంశాలపై ప్రశ్నిస్తున్న డీఈవో భిక్షపతి

నార్కట్‌పల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత ప్రమాణాలు, నాణ్యమైన విద్యాబోధనతో పదో తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా విద్యా శాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. పదో తరగతిలో గతేడాదికన్నా మెరుగైన ఫలితాల సాధన కోసం ఈ విద్యాసంవత్సరంలో అన్ని జడ్పీహెచ్ఎస్‌లలో అక్టోబరు నుంచే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రూపొందించిన ప్రణాళికలను ఆయన పరిశీలించారు. 10 జీపీఏ సాధించడానికి అనుసరించాల్సిన మెళకువలు, పద్ధతులపై ఉపాధ్యాయులకు డీఈవో సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్న అభ్యసనాసక్తిని స్వయంగా విద్యార్థులను ప్రశ్నించి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఏజెన్సీ నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఖచ్చితంగా మెనూ పాటించాలని ఆదేశించారు. పాఠశాలలు హెచ్‌ఎంలు నీరజ, హేమలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

చర్లపల్లిలో శ్మశానవాటిక ఏర్పాటు చేయాలి



నిరాహార దీక్షలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండరూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని మూడు వార్డులు గల చర్లపల్లికి శ్మశానవాటిక లేకపోవడం బాధాకరమని వెంటనే ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. చర్లపల్లిలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హిందూ శ్మశానవాటికను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఆయన ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం అన్నారు. అదే విధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. హిందువులు ఎక్కువగా ఉన్న మూడు వార్డుల్లో శ్మశానవాటిక లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. శ్మశానవాటికను ఏర్పాటు చేసేవరకు దీక్షను విరమింపజేసేది లేదన్నారు. టూటౌన్ ప్రధాన కార్యదర్శి కటకం శ్రీధర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో జాతీయ కిసాన్‌మోర్చా నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా నాయకులు పోతపాక లింగస్వామి, పకీరు మోహన్‌రెడ్డి, వెంకటేశం, భిక్షంరెడ్డి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్ దక్కించమ్మా ...ఎల్లమ్మ

దర్వేశిపురం ఆలయంలో మద్యం టెండర్‌దారుల పూజలు

కనగల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పలువురు మద్యం టెండర్ దారులు గురువారం ప్రత్యేక పూజలు జరిపించారు. టెండర్ పత్రాలతో వచ్చిన వ్యాపారులు వాటిని అమ్మవారి పాదాల వద్ద ఉంచి టెండర్ దక్కాలని కోరుకున్నారు. ఇదిలా ఉంటే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

రైతులు భాగస్వాములు కావాలి

చండూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం కోసం రైతులు భాగస్వాములు కావాలని చండూరు పీఏసీఎస్ చైర్మన్ కోడి సుష్మవెంకన్న అన్నారు. పీఏసీఎస్ కార్యాలయంలో సహకార కుబేర డిపాజిట్ల సేకరణ మహోత్సవాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు ఇప్పటికే అందిస్తున్న వివిధ రకాలైన రుణాలతో పాటు డిపాజిట్ సేకరణ కూడా ముఖ్యమన్నారు. వ్యవసాయ భూమిని తాకట్టు పెట్టుకుని గృహ నిర్మాణం, కొనుగోలుకు అతి తక్కువ వడ్డీకే గరిష్ఠంగా రూ.40లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భరత్ కుమార్, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

టార్పాలిన్లను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాలరూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వర్షాలు వచ్చిన సమయంలో ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కప్పాలని, పీఏసీఎస్ రొటేషన్ పద్ధతిలో అందిస్తున్న టార్పాలిన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్‌లో గురువారం రైతులకు టార్పాలిన్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని రైతుల కోసం టార్పాలిన్లను తీసుకువచ్చామని, వాటిని రైతులు రొటేషన్ పద్ధతిలో వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బొంతల అంజిరెడ్డి, సీఈవో బొంతల రాజిరెడ్డి, దేశబోయిన మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

నాంపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని మహమ్మదపురం, నర్సింహులగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. సమతుల ఆహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరాజ్యం, ప్రమీల, తల్లులు, గర్భిణులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.17 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నల్లగొండ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న పనులు

న్యూఢిల్లీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రాష్ట్రంలోని నల్లగొండ రైల్వేస్టేషన్‌ను ఆధునిక, ప్రపంచస్థాయి ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు వీలుగా ఆధునికీకరిస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.17 కోట్లతో స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే 80శాతం పనులు పూర్తయినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం, అప్రోచ్ రోడ్ల నిర్మాణంతో పాటు, పార్కింగ్ సౌకర్యాల కల్పన, ఎలివేటర్ల ఏర్పాటు, దివ్యాంగులకు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ప్రధాని మోదీ దార్శనిక నాయకత్వంలో భారతీయ రైల్వేరంగంలో మౌలిక సదుపాయాల కల్పన మిషన్‌మోడ్‌లో చేపడుతున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగార్జున

నల్లగొండరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని వేగంగా కొనుగోళ్లు చేపట్టాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. నల్లగొండ మండలంలోని రాములబండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సీపీఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఐకేపీ, డీసీఎంఎస్, హాకా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చినట్లు తెలిపారు. అయినా కొనుగోళ్లు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఒక పక్క వర్షాలు పడుతుండటంతో రైతులు తమ ధాన్యం తడవకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన తేమశాతం వచ్చినా కొనుగోలు చేయడంల లేదని ఆరోపించారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాల్‌కు రూ.1600, 1700 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ నేటికి రాలేదని, బోనస్ ప్రకటించి ఇవ్వకపోవడం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి వేగవంతం చేయాలని అన్నారు. లేనిచో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పోలే సత్యనారాయణ, గోపాల్, వెంకన్న, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలోని ధాన్యం పరిశీలిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగార్జున

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి



కనగల్‌లో మాట్లాడుతున్న సమావేశంలో మాట్లాడుతున్న సింగం లక్ష్మీనారాయణ

కనగల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకోవటాన్ని నిరసిస్తూ ఈ నెల 18వ తేదీన నిర్వహించే రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ కోరారు. గురువారం కనగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కల్పించటాన్ని జీర్ణించుకోలేని కొంత మంది కోర్టుకెక్కి అడ్డుకోవటం బాధాకరమన్నారు. రిజర్వేషన్ల సాధించుకోవటం బీసీల హక్కుగా పేర్కొన్నారు. రాష్ట్ర బంద్‌లో అన్ని బీసీ కులాల మేధావులు, నాయకులు పార్టీలకతీతంగా పాల్గొనాలని ఆ యన కోరారు. సమావేశంలో నాయకులు వెంకటయ్య, శ్రీను, జానయ్య, భరత్, ప్రవీణ్, రాము, నవీన్ సాయి పాల్గొన్నారు.

నాంపల్లి: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని బీసీ సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

శాలిగౌరారం: బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘం మండల నాయకుడు భూపతి శ్రీనివాస్ కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యతను మండలంలో చూపించి విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం పొందే వరకు ఉద్యమించాలని కోరారు.

నార్కట్‌పల్లి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా బీసీ ఐకాస తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీల రిజర్వేషన్లు కల్పించకుండా బీజేపీపై నెపం నెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

రామగిరి: బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శీతాకాల సమావేశాల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బీసీ బిల్లు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అన్నారు. తెలంగాణ బంద్‌కు బీసీ ఉద్యోగుల జిల్లా కమిటీ పక్షాన సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలుపుతున్నామన్నారు. బంద్ రోజు ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగులు విజయ్‌చందర్, సాయిబాబా, కొండా శంకర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల

కట్టంగూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల అన్నారు. గురువారం కలిమెర, ఇస్మాయిల్‌పల్లి, బొల్లెపల్లి, పరడ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ఐకేపీ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లర్లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, పీఏసీఎస్ సీఈవో బండ మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారి కృష్ణ, పుట్ట నరసింహారెడ్డి, గుండు పరమేష్ నాయకులు పెద్ది యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, గద్దపాటి దానయ్య, పులిగిల్ల అంజయ్య, మాద లింగస్వామి, స్వామి పాల్గొన్నారు.

మార్కెట్ మడిగెల బహిరంగ వేలం



వేలం వేయనున్న మార్కెట్ మడిగెలు

చిట్యాల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చిట్యాల భువనగిరి రోడ్డులో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 30 మడిగెలు అద్దెకు ఇవ్వడానికి ఈ నెల 25వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి జానయ్య తెలిపారు. 30 మడిగెల్లో 12 జనరల్ కేటగిరి, 9 బీసీ, 5 ఎస్సీ, 3 ఎస్టీ, 1 పీహెచ్‌సీలకు కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నెల 23 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారానికి రూ. 2 వేలు, అలాగే డిపాజిట్ కింద రూ. 30 వేలు చెల్లించాలని ఆయన సూచించారు. వివరాల కోసం 7330733599 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

నిబంధనలు సడలించాలి: మార్కెట్ మడిగెల బహిరంగ వేలం కోసం నిర్దేశించిన నిబంధనలను సడలించాలని సీపీఎం నాయకులు మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తు ఫారం రుసుముతో పాటు డిపాజిట్ సొమ్ము విషయంతో నిబంధనలు సడలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిట్ట నగేష్, శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు: చండూరు మునిసిపాలిటీకి చెందిన నాలుగు దుకాణాలకు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసినట్లు కమిషనర్ మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో మడిగెకు నెలకు రూ.7,500లు చొప్పున అద్దె నిర్ణయించామని, ఆసక్తి ఉన్న వారు రూ.2వేలు కార్యాలయంలో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు రూ. 50 వేలు డిపాజిట్ డీడీని సమర్పించారు. డిపాజిట్ సొమ్మును తిరిగి చెల్లించబడదని, దరఖాస్తులను 22వ తేదీ కార్యాలయం పని వేళల్లో సమర్పించాలని తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి



కట్టంగూరులో విద్యార్థుకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కట్టంగూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్డియా పల్మనరీ రీసోసియేషన్ (సీపీఆర్)పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి వెంకటేష్ అన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం కట్టంగూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకస్మాతుగా కార్డియాక్ అయినప్పుడు సీపీఆర్ చేసి ప్రమాదం నుంచి 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూనే వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వివి.నర్సింహారావు, ఎంఈవో అంబటి అంజయ్య, ఎఎన్‌ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు కొంక అంథోని, గఫూర్ పాల్గొన్నారు.

కనగల్: గుండె పోటు సమయంలో ప్రాణాలను రక్షించే సంజీవనిగా సీపీఆర్ పని చేస్తుందని కనగల్ పీహెచ్‌సీ డాక్టర్ గాదరి రామకృష్ణ అన్నారు. కనగల్ పీహెచ్‌సీలో గురువారం సీపీఆర్‌పై 108 ఈఎంటీ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ సీపీఆర్ గురించి తెలుసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స అందించే డాక్టరుగా మారాలన్నారు.


నకిరేకల్: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఓగోడు పీహెచ్‌సీ డాక్టర్లు వైష్ణవి, హరిశ్రీ అన్నారు. నకిరేకల్ ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఓగోడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం సీపీఆర్‌పై ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. సీపీఆర్‌పై అవగాహన ఉంటే కార్డియాక్ట్ కు గురై చనిపోకుండా రక్షించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నాగలక్ష్మి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, వైద్య సిబ్బంది నర్సింహాచారి, విజయలక్ష్మి, విజయకుమారి, మన్మథచారి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6,57,229 ఎకరాలే లక్ష్యం

(3వ పేజీ తరువాయి)

చేయకలిగింది. కలెక్టర్ ఇలాత్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ తోపాటు వ్యవసాయ అధికారులంతా నిరంతరం పర్యవేక్షణచేసి ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా సరిపడా చేయ గలిగారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా అత్యధికంగా యూరియా కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అవసరం లేకున్నా కొన్ని ప్రాంతాల్లో కొనుగోలు చేయడంతో ఇతర రైతులకు యూరియా దొరకలేదు. దీంతో వానాకాలంలో వ్యవసాయ అధికారులు టోకెన్లు ఇచ్చి రైతులందరికీ యూరియా అందేలా చూశారు. వానాకాలంలో వచ్చిన ఇబ్బందుల దృష్ట్యా యాసంగి సీజన్‌లో 2025-26 వ్యవసాయ క్యాలెండర్ ప్రకారం జిల్లాకు 74,955 మెట్రిక్ టన్నుల యూరియాను దిగుమతి చేసుకోవడంకోసం ప్రణాళికలను రూపొందించి ఆ వైపు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఇకపోతే డీఏపీ 18,582 మెట్రిక్ టన్నులు, ఎంఓపీ 14,600 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 46,628 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 7,434 మెట్రిక్ టన్నులు, మొత్తంగా 1,62,199 మెట్రిక్ టన్నుల ఎరువులు ఈ యాసంగి సీజన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. వరి విత్తనాలను 1,00,510 క్వింటాళ్లను అందుబాటులో ఉంచనున్నారు. ఇందులో ఎంటీయూ 1010, బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, జేజీఎల్ రకాలు అందుబాటులో ఉంచుతారు. పెసర 45 క్వింటాళ్లు, వేరుశనగ 19.960 క్వింటాళ్లు సిద్ధంగా ఉంచుతారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
3
శుక్రవారం 17 అక్టోబరు 2025



గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.0
***

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.30 (309.9534)	53,805	53,805
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.40 (4.30)	3613.17	2995.44
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.423 (43.3532)	51,540	37,671

చికెన్ ధరలు | లైవ్ : రూ.120 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.220



జిల్లాలో యాసంగి ప్లాన్‌ను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంచేశారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, ఎరువులు, విత్తనాల లభ్యత వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలను రూపొందించారు. జిల్లాలో ప్రస్తుతం వర్షపాతం, ప్రాజెక్టుల్లో నీటి వనరులు, భూగర్భజలాలు, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాల ఆధారంగా ఈ ప్రణాళిక ఉంది. యాసంగి ప్రణాళికలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

6,57,229 ఎకరాలే లక్ష్యం

- యాసంగి యాక్షన్ ప్లాన్ సిద్ధం
- నాన్ ఆయకట్టులో అక్టోబరు మొదటి వారంలో సాగు షురూ!
- ఆయకట్టులో నవంబరు నెలాఖరు నుంచి నాట్లు మొదలు
- అందుబాటులో వరి విత్తనాలు

యాసంగి-2024లో పంటల సాగు కంటే 2025లో కాస్త అధికంగా సాగు కానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాల ఇండెంట్ రాష్ట్ర వ్యవసాయశాఖకు పంపించారు. ప్రస్తుతం ఉన్న విత్తనాలు, ఎరువుల నిల్వలను గుర్తించడంతోపాటు సీజన్‌కు ఎంత కావాలనే దానిపై నివేదికలను సిద్ధంచేశారు. ఖరీఫ్‌లో యూరియా అవసరం అధికంగా ఉన్న విషయాన్ని గ్రహించిన అధికారులు యాసంగిలో ఆ ఇబ్బందులు తలెత్తకుండా యూరియాను తెప్పించడంకోసం నిర్ణయం తీసుకున్నారు. నాన్ ఆయకట్టులో అక్టోబరు మొదటి వారంలో ముందస్తుగా యాసంగి పనులు మొదలు కానుండగా ఆయకట్టులో మాత్రం నవంబరు నెలాఖరులో నాట్లు మొదలు కానున్నాయి. ఈ సీజన్‌లో అత్యధికంగా వరి సేద్యం కానుండగా, రెండో స్థానంలో మెట్ట పంటలు ఉండనున్నాయి.

జిల్లాలో 6.57లక్షల ఎకరాలకు పైగా సాగు అంచనా

జిల్లాలో ఈ యాసంగిలో 6,57,229 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా రూపొందించింది. గతేడాది యాసంగిలో 6,49,712 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఆ సీజన్‌లో 5,53,559 ఎకరాల్లో వరి సేద్యమైంది. ఈ సారి యాసంగిలో 5,64,678 ఎకరాల్లో వరి సేద్యం కానుందని అధికారులు గుర్తించారు. ఇక వేరుశనగ 22,180 ఎకరాల్లో, పెసర్లు 1,100 ఎకరాల్లో సాగు కానుంది. ఇక హార్టికల్చర్ సంబంధించి కూరగాయలు ఇతర పంటల సాగు 65,794 ఎకరాల్లో సాగు కానుండగా ఇతర పప్పు దినుసు పంటలు సాగు చేయనున్నారు. నాన్ ఆయకట్టులో ఇప్పటికే వరి కోతలు మొదలయ్యాయి. మునుగోడు మండలంలో ఇప్పటికే నారుమడుల కోసం దుక్కులు కూడా సిద్ధం చేసుకున్నారు. నాన్ ఆయకట్టు ప్రాంతంలో బోరు బావుల కింద ముందుగానే నాట్లు వేసిన నేపథ్యంలో ముందస్తు యాసంగి మొదలుకానుంది. ఆయకట్టులో నాగార్జునసాగర్ ఎడమకాల్వ వద్ద నీటి విడుదల అనంతరం నాట్లు వేసినందున కోతలు ఆలస్యంగా మొదలుకానున్న నేపథ్యంలో నవంబరు నెలాఖరు నుంచి నాట్లు వేయడానికి రైతులు సిద్ధం చేసుకోనున్నారు. పెద్దవూర, హాలియా, నిడమనూరు, తిరుమలగిరి(సాగర్) ప్రాంతాల్లో 20వేల ఎకరాల్లో మిరప సాగవుతుందని వ్యవసాయశాఖ భావిస్తోంది. జిల్లాలో 10వేల ఎకరా ల్లో వేరుశనగకోసం సబ్సిడీ విత్తనాలు ఇవ్వనున్నారు. ఇందులో 5వేల ఎకరాల్లో వేరుశనగ సాగుకోసం ప్రభుత్వం ఉచితంగానే వేరుశనగ విత్తనాలను నూటికి నూరుశాతం ఫార్మర్స్ ఆర్గనైజేషన్ పరిధిలో రైతులకు సరఫరా చేస్తారు. ఇది పూర్తిగా ఉచితంగా ఇవ్వనున్నారు. ఒక్కో రైతుకు ఒక ఎకరం వరకు ఉచితంగా విత్తనాలు ఇస్తారు. ఇందులో ప్రతీ రైతుకు ఒక క్వింటా విత్తనాలను నూటికి నూరుశాతం సబ్సిడీపై ఇస్తారు.

సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉండేలా

వానాకాలం సీజన్‌లో యూరియా కోసం రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. అయితే జిల్లాలో కూడా యూరియాకోసం రైతులు ఎదురుచూపు చూసినప్పటికీ జిల్లా రైతాంగం కోసం ప్రభుత్వం 70వేల మెట్రిక్ టన్నులకు పైగా యూరియాను రికార్డు స్థాయిలో రైతులకు సరఫరా...

- మిగతా 6వ పేజీలో...

యాసంగి ప్రణాళికలు సిద్ధం



యాసంగి సీజన్‌లో జిల్లా రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచనున్నాం. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్రణాళిక రూపొందించాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. యాసంగి సీజన్‌లో విత్తనాలు, ఎరువులను వ్యవసాయ క్యాలెండర్ ప్రకారం ఇండెంట్ పంపాం. సమృద్ధిగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటాయి. ముందుగా నాన్ ఆయకట్టులో యాసంగి ప్రారంభం కానుండగా ఆయకట్టులో నవంబరు నెలాఖరు నుంచి నాట్లు ప్రారంభం కానున్నాయి. ఇందుకు వ్యవసాయ శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉంది.

- పి.శ్రవణ్ కుమార్, జేడీఏ నల్లగొండ

'ఇందిరమ్మ' అమలులో జిల్లా నెం.2

జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్



ల్యాప్ టాప్, ప్రశంసాపత్రం బహూకరిస్తున్న ఆ శాఖ ఎండీ గౌతమ్

నల్లగొండ (కలెక్టరేట్), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇళ్ల పురోగతిలో నల్లగొండ జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.గౌతమ్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజక్టు డైరెక్టర్ రాజ్‌కుమార్‌ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాకు మొత్తం 19,625 గృహాలు కేటాయించగా, జిల్లా యంత్రాంగం 17,247 గృహాలను మంజూరు చేసింది. ఇప్పటి వరకు 13,581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో గృహాలు వివిధ దశలలో ఉన్నాయి. వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్క సెప్టెంబరు నెలలోనే జిల్లాలో 5,919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి. అంతేగాక, సెప్టెంబరు నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు రూ.80కోట్లు చెల్లించారు. ఇందిరమ్మ ఇళ్లపై రాష్ట్రవ్యాప్త సమీక్ష సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్లగొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే, ఇందిరమ్మ ఇళ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి, ఎల్ 1, ఎల్ 2, ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతోపాటు, చెల్లింపుల్లో కూడా నల్లగొండ జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. కాగా మొదటిస్థానంలో నారాయణపేట జిల్లా ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నల్లగొండ జిల్లా రెండోస్థానంలో నిలిచినందుకు కలెక్టర్ ఇలాత్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు.. జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ పీడీకి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పులిపలుపుల, కల్వలపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యం తేమశాతం 17శాతం ఉండే విధంగా తాలు, మట్టి, పెళ్లలు లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు.

ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్-ఏకు రూ.2389, సాధారణ రకం రూ.2369 అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతులు నిబంధనలు పాటించి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, ఎంపీడీవో యుగేందర్‌రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ రేణుక, సంఘం డైరెక్టర్లు సింగం వెంకన్న, నన్నూరి శేఖర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఏఈవో నరసింహ, సంఘం కార్యదర్శి సుఖేందర్, అశోక్‌రెడ్డి, పురుషోత్తం, స్వామినాథ్, లింగస్వామి, చంద్రశేఖర్, బీనపెల్లి సైదులు, తాటికొండ సైదులు, పుట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర నేత గోలి మధుసూదన్‌రెడ్డి



మార్కెట్‌యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీనేతలు మధుసూదన్‌రెడ్డి

తిప్పర్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్రనేత గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు వంగూరి రవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర రూ.2,389 ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు రూ.1600కే దళారులకు విక్రయించుకోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ధాన్యం కేంద్రాల్లో ధాన్యం నిండిపోయినా కాంటాలు వేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందజేయలేదన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, గుండా వినయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ధర్మాబోయిన గంగాధర్, శివశంకర్, జోగేందర్, శ్రీను, సంపత్, జానయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు.. 9281423653

● కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు : కలెక్టర్

నల్లగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ధాన్యం సేకరణ వివరాలు, సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను గురువారం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్:9281423653కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. కంట్రోల్ రూంకు ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నారాయణ అమిత్, జె.శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్‌లో

వ్యవసాయ కళాశాలకు కేబినెట్ ఆమోదం

ఈ విద్యాసంవత్సరం నుంచే కళాశాల ప్రారంభం



కళాశాల ప్రతిపాదిత స్థలం

హుజూర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పరిధిలోని మగ్దుంనగర్‌లో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు గురువారం రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మూడు కళాశాలలు ఏర్పాటు చేస్తుండగా, అందులో హుజూర్‌నగర్ కళాశాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలపడంతో ఈ విద్యాసంవత్స రం నుంచే అమలు చేయనున్నారు. ఏటా హుజూర్‌నగర్ కళాశాలలో 120మంది విద్యార్థులు విద్య అభ్యసించనున్నారు. మగ్దుంనగర్‌లో వ్య వసాయ కళశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 300 ఎకరా ల స్థల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. కాగా ఈ విద్యాసంవత్సరం నుంచే క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందుగా ప్రైవేటు భవనాలు అద్దెకు తీసుకొని తరగతులు ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. పట్టణ పరిధిలోని సర్వే నెం.1041 లో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. భూసేకరణ గురించి ఇప్పటికే స్థానిక రైతులతో ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలు దఫాలుగా చర్చలు జరిపారు. సర్వే నెం.1041లో 340 ఎకరాలకు సంబంధించి ముందుగా 100 ఎకరాల్లో కళాశాల నిర్మించనున్నారు. కాగా హుజూర్‌నగర్ కళాశాలకు సంబంధించి రూ.124కోట్లు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. బోధన, బోధనేతర సిబ్బంది మంజూరుచేస్తూ మంత్రివర్గం తీర్మానం చేసింది. గురువారం రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించిన నేపథ్యంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులకు బోధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆల్ధాస్ జానయ్య తెలిపారు.

వ్యవసాయ కళాశాలకు ఆమోదం



వ్యవసాయ కళాశాలకు ఆమోదం లభించింది. ఈ విద్యాసంవత్సరం నుంచే బోధన ఆరంభం కానుంది. హుజూర్‌నగర్ ప్రాంతానికి వ్యవసాయ కళాశాల మంజూరు కావడం ఆనందంగా ఉంది. ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా. కళాశాల నిర్మాణం ఎంతో చారిత్రాత్మకం కా నుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. హుజూర్‌నగర్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి

బీసీల బంద్‌కు సంపూర్ణ మద్దతు

డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పక్కన గుమ్ముల మోహన్ రెడ్డి

నల్లగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 18న జరిగే బీసీల బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం కూడా చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. బంద్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు కత్తుల కోటి, కార్తీక్, నాగరాజు, ఆనందరెడ్డి, కేవీఆర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం

● జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి



చిట్యాల మండలం వెలిమినేడులో సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

చిట్యాలరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు. పోషణమాసంలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడులోని అంగన్‌వాడీకేంద్రం ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ గర్భిణులు, వారికి పుట్టే చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యం లో పౌష్టికాహారం అందిస్తుందన్నారు. గర్భిణులతో పాటు బాలింతలు, చిన్నారులు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలతో పాటు కిశోరబాలికలు రక్తహీనతను అధిగమించేందుకు ఆహార అలవాట్లను మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి, ఏసీడీపీ వో వెంకటమ్మ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్న సుదర్శన్ రెడ్డి

ఓటర్లకు గుర్తింపు కార్డులను జారీచేయాలి

● రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

భువనగిరి (కలెక్టరేట్), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లందరికీ తపాలా శాఖ ద్వారా గుర్తింపు కార్డులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ ఎన్నికల కమిషన్ కార్యాలయంనుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్లుగా నమోదైన ప్రతిఒక్కరికీ తపాలాశాఖ ద్వారా నూతన గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో వందేళ్ల పైబడిన ఓటర్లను గుర్తించి వారి వయస్సును తగిన ఆధారాలతో సమర్పించాలన్నారు. ఫాం 6, 7, 8 దరఖాస్తులను వేగంగా పరిష్కరించి బూత్‌స్థాయి అధికారులు ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

హక్కులు కాలరాస్తున్న పాలకపక్షాలు

● రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు



చిట్యాల మండలం పేరేపల్లిలో కల్లుగీత సంఘం జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు

చిట్యాలరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేసి పోరాడి సాధించుకున్న హక్కులను పాలకపక్షాలు కాలరాస్తున్నాయని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఏపూర్, పేరేపల్లి గ్రామాల్లోని కల్లుగీత సొసైటీల అధ్యక్షులతో కలిసి గురువారం కల్లుగీత కార్మికుల జిల్లా మహాసభల కరపత్రాలను అచ్చాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చాలు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు కులవృత్తిపై రక్షణ లేకుండా పోతోందని అన్నారు. ప్రభుత్వం రక్షణ కిట్లను అందించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 25న నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభలకు గీతకార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొంగు వెంకటేశం, బూరుగు సత్తయ్య, అంతటి తిరుమలయ్య, అంతటి యాదయ్య, పొట్లపల్లి శ్రీధర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

● రాష్ట్ర ఆడిటింగ్ అధికారి వెంకటేష్



తనిఖీలు నిర్వహిస్తున్న ఆడిట్ అధికారి

నిడమనూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, 108 సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఆడిటింగ్ అధికారి వెంకటేష్ అన్నారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని వెంటిలేటర్, మానిటర్, ఆక్సిజన్ సిలిండర్లు, గ్లూకోమీటర్, బీపీ ఆపరేటర్లతో పాటు అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ప్రథమ చికిత్స అందించేందుకు ఉపయోగించే పరికరాలను, వాటి పనితీరును కూడా పరిశీలించారు. వాహనంలోని రికార్డులు సైతం పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు, వెంపటి ప్రతాప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని 108 వాహనాన్ని ఆకస్మికంగా రాష్ట్ర ఆడిట్ అధికారి పకీర్‌దాస్ తనిఖీ చేశారు. జిల్లా ప్రోగాం మేనేజర్ సలీం, ఈఎంఈ మధు, ఈఎంటీ సైదులు, పైలెట్ జానకిరాములు ఉన్నారు.

వేములపల్లి : 108 సేవలను అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జీవీకే ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్ రాష్ట్ర ఆడిట్ అధికారి పకీర్ దాస్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద గల 108 వాహనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, ఈఎంఈ ఎల్లావుల మధు, సిబ్బంది విమల, అజకుమార్ తదితరులు ఉన్నారు.



వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా వెంకటయ్య

చింతపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని గొల్లపల్లికి చెందిన అనంతుల వెంకటయ్యను వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గోవింద న రేష్‌మాదిగ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆయన తెలిపారు. వీహెచ్‌పీ నాయకులు ఆయన్ను సన్మానించారు.

చలో రాజ్‌భవన్‌ను జయప్రదం చేయాలి: సీపీఎం

నిడమనూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 17న తలపెట్టిన చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ కోరారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు.

అసంపూర్తి డ్రైనేజీలకు మోక్షమెప్పుడో?

▸▸ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్థులు ▸▸ పట్టించుకోని అధికారులు



గొడకొండ్ల (వీటీనగర్) బస్టాండ్ వద్ద అసంపూర్తిగా, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ


చింతపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని గొడకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో సాగర్-హైదరాబాద్ రహదారిని రెండు విభాగాలుగా విభజించి నిర్మించడానికి రూ.9 కోట్లతో పనులు పూర్తి చేశారు. రహదారి సమీపంలోని రెండు ప్రధానమైన మురికి కాల్వల నిర్మాణ పనులు కేవలం 40 శాతం మాత్రమే పూర్తిచేశారు. అప్పటి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కాల్వల నిర్మాణ పనులకు 2023 సంవత్సరంలో రూ.3.65 లక్షలతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు రెండు కిలోమీటర్ల దూరం కాల్వల నిర్మాణ పనులను చేసేందుకు సిబ్బందితో పనులు చేపట్టారు. రహదారికి ఇరువైపులా రెండు ప్రధానమైన మురికి కాల్వల ద్వారా మురుగునీరు ప్రవహిస్తోంది. ఎన్నికల ప్రక్రియ కావడంతో కోడ్ రావడంతో పనులకు బ్రేక్ పడింది. రెండేళ్లవుతున్నా కాల్వల నిర్మాణ పనులు చేపట్టడం లేదు. డ్రైనేజీ సక్రమంగా లేక ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మురుగునీటితో పాటు వర్షపు నీరు నేరుగా వ్యాపారస్థుల దుకాణాల్లోకి చేరుతోంది. రూ.లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పాత్ మాల్ మార్కెట్‌కు మురుగు నీటి కోసం కాల్వలు లేకపోవడంతో మురుగునీరు బస్టాండ్ వెనుక నుంచి ప్రవహిస్తుంది.

దుర్వాసనతో గ్రామస్థుల ఇబ్బందులు..

మురికికాల్వల పనులు పూర్తి చేయకపోవడంతో గొడకొండ్ల గ్రామానికి వెళ్లే దారిలో బస్టాండ్ ప్రాంగణం నుంచి మురుగు నీరు రహదారిపైనే ప్రవహిస్తోంది. నిత్యం గ్రామస్థులు వందలాదిగా తమ పనుల కోసం రాకపోకలు సాగిస్తున్నారు.

ఈ రహదారి గుండా వెళ్తూ దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. రహదారి సైతం గుంతలమయంగా మారింది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనం పైనుంచి జారి కింద పడి తీవ్రగాయాల పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

సమస్య పరిష్కరించాలి



కురుస్తున్న వర్షాలకు మురుగునీటితో వర్షపు నీరు నేరుగా దుకాణాల్లోకి చేరుతోంది. కొంత మేరకు ఆస్తి నష్టం కలుగుతుంది. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన సమస్యలు మాత్రం మారడం లేదు. సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి.

- ఉప్పల రమేష్, వ్యాపారివేత్త, వీటీనగర్

అధికారులు స్పందించాలి



పట్టణంలో వర్షం వస్తే చాలు మురికినీటితో పాటు వర్షపు నీరు రహదారిపై ప్రవహిస్తూ నేరుగా దుకాణాల్లోకి చేరుతోంది. రూ.40వేలతో తాత్కాలికంగా మురికి కాల్వ కోసం అడ్డుగా గోడ కట్టుకొని ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి కాల్వల నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

- సందపట్ల లక్ష్మణ్ సాగర్, ఫొటోగ్రఫర్, వీటీనగర్

ఉన్నతాధికారులకు నివేదిక పంపాం

కాల్వల నిర్మాణ పనుల కోసం నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. ఎన్నికల ప్రక్రియల్లో భాగంగా ఆలస్యం అవుతుంది. టెండర్ ప్రక్రియవేసిన వెంటనే పనులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

- జీవన్‌సింగ్, పీఆర్‌డీఈ, చింతపల్లి

దేవరకొండ ఆర్టీసీ డీఎం రమేష్‌బాబు బదిలీ

● ఘనంగా సన్మానించిన సిబ్బంది



రమేష్‌బాబును సన్మానిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

దేవరకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు హైదరాబాద్ బండ్లగూడ డిపోకు బదిలీ అయ్యారు. గురువారం బదిలీ అయిన డిపో మేనేజర్ రమేష్‌బాబును అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులుయాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రమేష్‌బాబు మాట్లాడుతూ డిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులు అందరి సహకారంతో దేవరకొండ డిపోను ఆదాయంలో రాష్ట్రంలో అగ్రభాగాన నిలిపినట్లు తెలిపారు. రాఖీ, దసరా పండగల సమయంలో ఉత్తమ సేవలు అందించి డిపోకు మంచి గుర్తింపు తెచ్చిన ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. అందరూ కలిసికట్టుగా డిపోను ఆదాయంలో అగ్రభాగాన నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఉద్యోగులు కృష్ణయ్య, సయ్యద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

లోలెవల్ వంతెనలతో తప్పని తిప్పలు

రాకపోకలకు ఇబ్బంది పడుతున్న రాయినిగూడెం గ్రామస్థులు



రాకపోకలకు ఇబ్బందిగా మారిన రాయినిగూడెం వాగు (ఫైల్)

చింతపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలో ఇటీవల కురిసిన వర్షానికి రైతులు, రాయినిగూడెం గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. చింతపల్లి మండల కేంద్రం నుంచి రాయినిగూడెం గ్రామానికి వెళ్లే దారిలో నాలుగు లోలెవల్ వంతనలు నిర్మించారు. ఈ రహదారి గుండా గ్రామస్థులు నిత్యం తమ పనుల కోసం వెళ్లాల్సిన అవసరం ఉంది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి లోలెవల్ వాగులో నీరు నిలిచి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కల్వర్టులు సైతం లోలెవల్‌గా నిర్మించడంతో రాయినిగూడెం గ్రామస్థులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైలెవల్ వంతెనలతో పాటు కల్వర్టులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

డ్రైనేజీలను ధ్వంసం చేస్తే చర్యలు తప్పవు



ధ్వంసమైన డ్రైనేజీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ హేమలత, ఎంపీడీవో జితేందర్‌రెడ్డి

వేములపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కొనసాగించేందుకు ఏర్పాటు చేసిన డ్రైనేజీలను ధ్వంసం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హేమలత, ఎంపీడీవో జితేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని బుగ్గబావిగూడెంలో గ్రామస్థులు కొందరు డ్రైనేజీలను బ్లాక్ చేయడంతో గ్రామంలోని వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తోంది. గ్రామస్థులు ఫిర్యాదు మేరకు గురువారం వారు గ్రామంలోని డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని అందుకు విరుద్ధంగా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. ధ్వంసమైన మురుగుకాల్వలను త్వరితగతిన పునరుద్ధరించి మురుగు నీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట ఎంపీవో లలిత, ఆర్ఐ స్పందన, కార్యదర్శి సరిత, అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై

చర్యలు తీసుకోవాలి

దేవరకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావలిఖాద్రి దర్గా ముత్తవల్లులు డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ముత్తవల్లులు, కుటుంబ సభ్యులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ముత్తవలిలు ఖాజాపాషా, సయ్యద్ అలీ, షరీఫ్ ఉస్మాన్‌లు మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో 405, 753 సర్వేనెంబర్లలోని వక్ఫ్‌బోర్డు భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మునిసిపల్, రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారి అయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా ముత్తవలిలతో పాటు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దర్గా ముత్తవల్లులు, కుటుంబసభ్యులు

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నేరేడుగొమ్ము ఆదర్శ పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలంలోని మర్రిచెట్టుతండా, మైనంపల్లి రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వేరుశనగ విత్తనాలను గురువారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రైతుకు వంద కేజీల చొప్పున వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వందశాతం సబ్సిడీతో నేషనల్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుల పంటలకు తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభాలు వచ్చే విధంగా పంటలు వేసుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కోరారు.

గురుకుల పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు కృషి

నేరేడుగొమ్ము: గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. గురువారం నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే లక్ష్యంతోనే మోడల్‌స్కూల్‌లో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, బిక్కునాయక్, గోవిందు, పాపానాయక్, కృష్ణ, హరికృష్ణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి అన్ని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్, రైతుసంఘం సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి లింగానాయక్, గోగుల యాదగిరి, మహిళా నాయకురాళ్లు ఎర్రబోతు పద్మ, డి.శాంత, బంటు రాజేశ్వరి పాల్గొన్నారు.

6,57,229 ఎకరాలే లక్ష్యం

(3వ పేజీ తరువాయి)

చేయకలిగింది. కలెక్టర్ ఇలాత్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్‌తో పాటు వ్యవసాయ అధికారులంతా నిరంతరం పర్యవేక్షణచేసి ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా సరిపడా చేయ గలిగారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా అత్యధికంగా యూరియా కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అవసరం లేకున్నా కొన్ని ప్రాంతాల్లో కొనుగోలు చేయడంతో ఇతర రైతులకు యూరియా దొరకలేదు. దీంతో వానాకాలంలో వ్యవసాయ అధికారులు టోకెన్లు ఇచ్చి రైతులందరికీ యూరియా అందేలా చూశారు. వానాకాలంలో వచ్చిన ఇబ్బందుల దృష్ట్యా యాసంగి సీజన్‌లో 2025-26 వ్యవసాయ క్యాలెండర్ ప్రకారం జిల్లాకు 74,955 మెట్రిక్ టన్నుల యూరియాను దిగుమతి చేసుకోవడంకోసం ప్రణాళికలను రూపొందించి ఆ వైపు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఇకపోతే డీఏపీ 18,582 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 14,600 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 46,628 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 7,434 మెట్రిక్ టన్నులు, మొత్తంగా 1,62,199 మెట్రిక్ టన్నుల ఎరువులు ఈ యాసంగి సీజన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. వరి విత్తనాలను 1,00,510 క్వింటాళ్లను అందుబాటులో ఉంచనున్నారు. ఇందులో ఎంటీయూ 1010, బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, జేజీఎల్ రకాలు అందుబాటులో ఉంచుతారు. పెసర 45 క్వింటాళ్లు, వేరుశనగ 19,960 క్వింటాళ్లు సిద్ధంగా ఉంచుతారు.



వరి పొలం

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం



చింతపల్లిలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీవో సక్కుబాయి

చింతపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో సక్కుబాయి అన్నారు. గురువారం చింతపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా మహిళలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించి మాట్లాడారు. పోషకాహారంతోనే పుట్టబోయే శిశువుకు ఆరోగ్యంగా జన్మిస్తుందని అన్నారు. అంతకు ముందు గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, మండల వైద్యాధికారి శ్రీదేవి, సూపర్‌వైజర్లు పార్వతి, సుగుణ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: ఆరు నెలల వరకు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో ఖతీజ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 4 వ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, సహాయకురాలు హసీనా తదితరులు పాల్గొన్నారు.

హాలియా: కిషోర బాలికలు రక్తహీనత లేకుండా రోజు ఐరన్ సంబంధించిన ఆహార పదార్థాలు తీసుకోవాలని ఏసీడీపీవో సువర్ణ అన్నారు. హాలియాలోని జ డ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చే యించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, హెచ్‌ఎం జి.కృష్ణమూసర్తి, ఉపాధ్యాయులు వెంకన్న, పీ హెచ్‌ఎన్ లూర్దుమేరీ, సీహెచ్‌వో అనసూయ, అంగన్‌వాడీ టీచర్లు వజ్రమ్మ, విజయలక్ష్మి, నర్మద, పుష్ప, అండాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు. మండలంలోని ఆమనగల్లు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వర్‌రావు, ఝాన్సీ, జయమ్మ, పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, శాంతమ్మ, శారద, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి



గాలికుంటు వ్యాధి నివారణ టీకాల గురించి వివరిస్తున్న పశు వైద్యాధికారి నాగేంద్ర

త్రిపురారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి చందూరి నాగేంద్ర అన్నారు. త్రిపురారం మండలంలోని రాజేంద్రనగర్ గ్రామంలో గురువారం 32 ఆవులకు, 396 గేదెలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ ఏడాది అధిక వర్షాలు కురిసినందున పశువులు వ్యాధుల బారిన పడుతున్నాయని అన్నారు. ఈ వ్యాధివల్ల తీవ్రమైన జ్వరం, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి, పని సామర్థ్యం తగ్గడం వల్ల రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని అన్నారు. మూడు నెలలు పైబడిన అన్ని గోజాతి, గేదజాతి పశువులకు ఈ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో నిడమనూర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్‌రెడ్డి, అంజనపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ శశికళ, సిబ్బంది సయ్యద్, శ్రీనివాస్, అసీమ్ హుస్సేన్, రామకోటి, కృష్ణ రేణుక, వెంకటేశ్వర్లు, భవాని తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశువైద్యాధికారులు సూచించారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది నిర్మల, వెంకటయ్య, సైదులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవద్దు



మిర్యాలగూడలో బంద్ కరపత్రాలను విడుదల చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకుడు వెంకన్న గౌడ్

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్నగౌడ్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని బీసీభవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలైతే బలహీనవర్గాలకు బలం చేకూరుతుందని భావిస్తున్న ఆధిపత్య వర్గాలు కపట బుద్ధితో అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. సామాజిక, రాజకీయ ప్రయోజనాల కోసం జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 18వ తేదీన బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం బంద్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్, నాయకులు గుండెబోయిన నాగేశ్వరరావు, గాదగోని మహేష్‌గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, మురళీయాదవ్, దాసరాజు జయరాజు, సత్యప్రకాష్‌నాయుడు పాల్గొన్నారు.

దేవరకొండ: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన నిరసన చేపట్టారు. 18న నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వరికుప్పల శ్రీను, కోటేశ్వర్‌రావు, కలాం, లక్ష్మణ్‌నాయక్, చౌహన్, శివగౌడ్, శ్రీనివాసచారి, వెంకట్‌యాదవ్ పాల్గొన్నారు.

మాడ్గులపల్లి: బీసీలకు దక్కాల్సిన 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ పిలుపుమేరకు ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్‌లో పార్టీలకతీతంగా బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బీసీ బంద్ గోడపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కోల గుమ్మస్వామి, పందిరి రాజశేఖర్, పర్వనబోయిన లక్ష్మణ్, బొల్లెపల్లి రాజు, చిత్తలూరి శంకర్, భూపతి మహేష్, విఘ్నేష్, ఉపేందర్, రామకృష్ణ, చంద్రశేఖర్, సైదులు, నగేష్, అచ్చయ్య పాల్గొన్నారు.

నిడమనూరు: బీసీ రాష్ట్రబంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మండలి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్లను అగ్రకుల అహంకారులు కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం శోచనీయమన్నారు.